




# మనం

మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 19 | ఏప్రిల్ | 2026 | పేజీలు 8 | www.manamepaper.com

# విద్యతోనే సమాజ మార్పు

మంత్రి దామోదర్ రాజనర్సింహ

మంత్రి సుడిగాలి పర్యటనలో రూ. 27.76 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

పాలిటెక్నిక్‌లో రూ. 43 లక్షలతో మెకానికల్ వర్క్‌షాప్ ప్రారంభం

నియోజకవర్గంలో విద్యాసంస్థల విస్తరణకు ప్రాధాన్యం

## ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్




విద్యే సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుపై ఆయన దృష్టి సారించారు. శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ హాలాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ. 43 లక్షలతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు.

సంగారెడ్డి ఏప్రిల్ 18 మనం న్యూస్ ప్రతినిధి : ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. విద్యతోనే జీవితాల్లో వెలుగులు నిండుతాయని, అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే పాలిటెక్నిక్, జేఎన్టీయూ

- మిగతా 2లో..



# దేవుడి పేరుతో బిజెపి రాజకీయం

దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

దేశ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతరం జనాల్లో ఉంటూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తుంటే బిజెపి నాయకులు దేవుడు పేరు తో రాజకీయం చేస్తూ ఓట్లు దండుకొని అధికారాన్ని దక్కించుకుంటున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.



సంగారెడ్డి ఏప్రిల్ 18 మనం న్యూస్ ప్రతినిధి : సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుంచి రాజధాని వరకు దేశ ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేలా అంబేద్కర్ హక్కులు కల్పించారని కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల

- మిగతా 2లో..

# అరుదైన కాకతీయ తాంత్రిక భైరవ శిల్పం గుర్తింపు

గవ్వలపల్లిలో నంగునూరు చరిత్రకారుడు వెలికితీత



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం గవ్వలపల్లి గ్రామంలోని శివాలయం వద్ద కాకతీయ శైలికి చెందిన అరుదైన తాంత్రిక భైరవ శిల్పాన్ని నంగునూరు మండల కేంద్రానికి చెందిన చరిత్రకారుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిల్పంలో భైరవుడు జ్వాలాకేశాలతో కపాలమకుటం ధరించి, చెవులకు పెద్ద కుండలాలు, మెడలో సర్పహారం, భుజాలపై కేయూరాలతో అలంకరించబడి ఉన్నట్లు తెలిపారు.

నంగునూరు ఏప్రిల్ 18 మనం న్యూస్ : కపాలమాల, కపాలమేఖలతో, కాళ్లకు కడియాలు, పాంజీబులు ధరించి త్రిభంగిమలో వైతస్తిక పాదాలతో నిలబడి ఉన్న

- మిగతా 2లో..

# విద్యతోనే సమాజ మార్పు

మొదటి పేజీ తరువాయి

ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, వ్యవసాయ, మహిళా కళాశాలలతో పాటు మోడల్, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బాలికల భద్రత, వసతుల విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధులు రూ. 10 కోట్ల తో నియోజకవర్గంలోని విద్యాసంస్థలలో మౌలిక వసతుల మెరుగుదల పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా, మంత్రి తన పర్యటనలో భాగంగా రూ. 27.76 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అందోల్‌లో రూ. 1.80 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించగా, చెరువు కట్ట వద్ద రూ. 5 కోట్లతో నిర్మించనున్న పర్యాటక రెస్టారెంట్‌కు



శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 20 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయం పనులను ప్రారంభించారు. రూ. 53 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ పాండు, ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్,న్యూ లాండ్ ఫౌండేషన్ ప్రతినిధి డి వి రెడ్డి,సర్పంచ్ సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# దేవుడి పేరుతో బిజెపి రాజకీయం

మొదటి పేజీ తరువాయి

హక్కులను కాల రాయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు డీలి మి టేషన్ ఇష్టానుసారంగా చేస్తున్నారని ఈ బిల్లు పాస్ అయితే దేశం తీవ్రస్థాయిలో నష్టపోతుందని రాహుల్ గాంధీ చర్చ పెట్టారని అన్నారు రానున్న ప్రమాదాన్ని ముందుగానే రాహుల్ గాంధీ గుర్తించారని దేశ ప్రజల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారకుండా ఉండేందుకు బిజెపి సాగిస్తున్న పొలిటికల్ గేమ్ ను ఆపడానికి రాహుల్ గాంధీ పార్లమెంట్లో పోరాడుతున్నారని అన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పార్లమెంటును కేవలం తాము ఎన్నికల్లో గెలిపించేందుకు మాత్రమే వాడుకుంటుందని విమర్శించారు దేశ ప్రజల జీవితాల గురించి వారి భవిష్యత్తు గురించి వారి సమస్యల పరిష్కారం గురించి పార్లమెంట్లో చర్చించడానికి ప్రధాని మోదీ రెడీగా లేరని అన్నారు దేశ ప్రజల భవిష్యత్తును దృశ్యలో ఉంచుకొని నిరంతరం జనాల్లో ఉంటూ రాహుల్ గాంధీని అడ్డుకునేందుకు మాత్రమే ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు జోడోయాత్ర న్యాయ యాత్ర పేరిట వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ దేశంలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను దగ్గరుండి గమనించి వాటి పరిష్కారమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారని అన్నారు ఒకప్పుడు పార్లమెంట్లో సామాన్యుల గురించి చర్చించడానికి ఎంపీలందరికీ అవకాశం కల్పించేవారని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజల సమస్యల గురించి మాట్లాడడానికి ఎంపీలకు అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బంగారం పెట్రోల్ డీజిల్ ఎరువులు ఇలా అన్నింటి ధరలు పెరిగాయి కానీ రైతులకు మేలు చేసే పథకాలు ఏవి అమలు కావడం లేదని గుర్తు చేశారు దేశ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. దేశ ప్రజలు హక్కులను కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మనమందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# అనంత సార్ బాలికల ఉన్నత పాఠశాలలో టాయిలెట్స్ ప్రారంభం



మనం న్యూస్ కొండాపూర్ ఏప్రిల్ 18 : కొండాపూర్ : విద్య వైద్యం సామాజిక రంగాల్లో సేవలు అందిస్తూ రోటరీ క్లబ్ చేయూతనందిస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ మొయినాబాద్ అధ్యక్షుడు ఓదెల రాజశేఖర్ అన్నారు. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ లోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన శౌచాలయాలను అధ్యక్షుడు ఓదెల రాజశేఖర్ సెక్రటరీ శివాణీలు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినాధరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ సేవకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా సేవలు చేస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు మూత్రశాలల్లో లేక వారు పడుతున్న ఇబ్బందులు రోటరీ క్లబ్ దృష్టికి రావడం తో మూత్రశాలలను నిర్మించి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ సేవలను అనంతసాగర్ బాలికల ఉన్నత పాఠశాలకు మరింత విస్తరిస్తామన్నారు. పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినాధారి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు బాలికల ఉన్నత పాఠశాలకు అందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని బాలికలకు మూత్రశాలలు లేక ఎంతో అవస్థలు పడేవారు అని ఆమె చెప్పారు. రోటరీ క్లబ్ శౌచాలయాన్ని నిర్మించి బాలికలకు ఇబ్బందులు లేకుండా చేసిందని కొనియాడారు. పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రోటరీ క్లబ్ చే య ూ త న ం ది ం చా ల ని ప్రధానోపాధ్యాయురాలు కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చందానగర్ ప్రెసిడెంట్ రంజిత్, సెక్రటరీ శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ రోటరీ క్లబ్ సర్వీస్ సునీత కుమారి, డైరెక్టర్ లు రాచన్న, వినోద్ కుమార్, బలరాం రాజు, ప్రభావతి, ఉపాధ్యాయులు శారదా, నసీమా, ఉషారాణి, వీరేశం, శ్రీనివాస్, ధనలక్ష్మి, కాంట్రాక్టర్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరుదైన కాకతీయ తాంత్రిక భైరవ శిల్పం గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

చతుర్భుజ భైరవుని రూపం ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. భైరవుని పరహస్తాలలో ఢమరుకం, త్రిశూలం, నిజహస్తాలలో ఖడ్గం, రక్తపాత్రలు ఉండటం ఈ శిల్పానికి ప్రత్యేకతనిచ్చిందని వివరించారు. భైరవుని కుడివైపున ఒక భైరవారాధకుడు కూర్చుని ఉండగా, ఎడమవైపున ఇద్దరు భేతాళులు కనిపించడం గమనార్హమన్నారు. ఇది కాకతీయ శైలికి చెందిన అరుదైన తాంత్రిక భైరవ శిల్పమని, గతంలో ఇదే శివాలయం ప్రాంగణంలో అరుదైన వినాయక విగ్రహం కూడా గుర్తించబడిన విషయం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

# అంగన్‌వాడీలో యాన్యువల్ డే వేడుకలు

## పిల్లలకు ప్రతిభాపత్రాల ప్రదానం.. చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన



మనం న్యూస్ కొండాపూర్ ఏప్రిల్ 18 : కొండాపూర్ మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామ అంగన్వాడి సెంటర్‌లో యాన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కు ప్రతిభా పత్రాలు అందజేయడంతో పాటు, పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అనసూయ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు అంగన్వాడి సేవలను పూర్తిగా వినియో గించుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు ప్రైవేటు స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయని, పిల్లలకు అందించాల్సిన అన్ని సేవలను సమర్థవంతంగా అందజే స్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పిల్లలకు అందుతున్న పోషణాహారం, విద్యా బోధన, ఆరోగ్య సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు పద్మ, సర్పంచ్ మహేశ్వరి. అంగన్వాడి ఆయా నిరూప . వార్డు మెంబర్లు సుజాత. వీరమని. అంగన్వాడి పిల్లల తల్లులు. సుజాత. సూర్య కళ. నాగమణి. రజిని. మనీషా. పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పెయింటర్ మృతి



మనం న్యూస్ కొండాపూర్ ఏప్రిల్ 18 : శ్రీమతి. అస్గరి బేగం భర్త మహమ్మద్ జమాల్, వ: 31 సం: కులం: ముస్లిం, వృత్తి: కూలి పని, నివాసము: గొల్లపల్లి గ్రామం, కొండాపూర్ మండలం. మృతుడు: ఫిర్యాది భర్త అయిన మహమ్మద్ జమాల్, వ: 36 సం: కులం: ముస్లిం, వృత్తి: పెయింటింగ్ పని. రోజు మాదిరిగానే, ఈ రోజు తేదీ: 18.04.2026 నాడు తన గ్రామంలోనే తెనుగు విట్టల్ అనే వ్యక్తి దగ్గర పెయింటింగ్ పని చేయడానికి వెళ్ళి, అక్కడ ఇంటిపైన పెయింటింగ్ చేస్తుండగా అందాజ 10 గంటల సమయంలో మహమ్మద్ జమాల్/మృతుడు చేతిలో ఉన్న పెయింటింగ్ రోలర్ ప్రమాదవశాత్తు తన పై నుండి వెళ్తున్న 11 ఎజ అల్యూమినియం వైర్ కు తగిలి క్రింద పడగ, వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనివెళ్ళగా, అక్కడ డాక్టర్ గారు పరిశీలించి కరెంట్ షాక్ కొట్టడం వలన చనిపోయినాడు అని తెలిపినారు.

# హోమ్ గార్డులకు మెడికల్ కిట్లు పంపిణీ

**విధుల్లో ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**సంగారెడ్డి జిల్లా కు మంచి పేరు తేవాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి ఏప్రిల్ 18 మనం న్యూస్ ప్రతినిధి. : తమిళనాడు రాష్ట్రంలో జరుగనున్న సాదారణ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులకు సంగారెడ్డి జిల్లా నుండి వెళుతున్న 38 మంది హోమ్ గార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మెడికల్, కనీస అవసరాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత బాధ్యతాయ-ంతమైనవని, సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. దూర ప్రాంతాలలో విధులు నిర్వహించేందు వెళుతున్న సిబ్బంది బాగోగులను దృష్టిలో ఉంచుకొని, అవసరమైన ప్రాథమిక ఔషధాలు, బిస్కెట్స్, వ్యక్తిగత అవసరాల సామగ్రి అందుబాటులో ఉండేలా ఈ కిట్లు అందజేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే



విధుల్లో అప్రమత్తంగా ఉండి, ఎలాంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా సంగారెడ్డి జిల్లా పోలీసు డ్యూటి డాక్టర్ కు కాల్ చేసి, మెడిసిన్స్ వివరాలను తెలుకోవచ్చు అన్నారు. విధి నిర్వహణలో లేదా వ్యక్తిగత సమస్యలున్నా సంబంధిత అధికారుల ద్వారా నా దృష్టికి తీసుకురాలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డిఎస్పీ నరేందర్, పోలీసు డ్యూటి డాక్టర్ జ్యోతి, డానియెల్ ఆర్ఐ హోమ్ గార్డ్స్, ఆర్ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, బందోబస్తు విధులకు వెళుతున్న ఆర్.ఎస్ఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి, ఏప్రిల్ 18 మనం న్యూస్ ప్రతినిధి : ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారోత్సవాల అమలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేర్చాలని సూచించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయాలని సూచించారు. వసతి గృహాల్లో గల మరమ్మతులను గుర్తించి, మరమ్మతులకు వెంటనే చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిఎస్ కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల ప్రత్యేక అధికారులు , సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వారోత్సవ కార్యక్రమాల విజయవంటానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చూడాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్‌లను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం, విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం

వర్గల్ ఏప్రిల్ 18 మనం న్యూస్: కుకునూరు పల్లి గ్రామానికి చెందిన పోల్కంపల్లి అక్షిత(24) యువతి అదృశ్యమైన సంఘటన గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కుకునూరు పల్లి గ్రామానికి చెందిన పోల్కంపల్లి సత్యనారాయణ కూతురు గౌరారం లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో



స్కూల్ టీచర్ పనిచేస్తుంది. రోజు మాదిరిగానే ఆమె తమ్ముడు శనివారం ఉదయం9-00 గంటలకు స్కూల్ ముందు దింపి వెళ్ళినాడు. అయితే ఆమె స్కూల్ కి వెళ్ళలేదు సాయంత్రం ఇంటికి కూడా తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి సత్యనారాయణ గౌరవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గౌరవం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# ఉపాధి హామీ పనులకు టెంట్ బహూకరణ

మనం న్యూస్ అక్కన్నపేట్ ఏప్రిల్ 18 : అక్కన్నపేట మండలం లోని మల్చేరు తండ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు గ్రామ సర్పంచ్ మహేందర్ నాయక్ ఉప సర్పంచ్ విట్టల్ మరియు పాలకవర్గ సభ్యులు కలిసి టెంట్‌ను బహూకరించారు ఎండ తీవ్రతలో పనిచేస్తున్న కూలీలకు విశ్రాంతి కల్పించేందుకు ఈ టెంట్ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కూలీల సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ మహేందర్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# కాయకల్ప ప్రమాణాలతో ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**డాక్టర్ శ్రీనివాస ప్రసాద్**

గజ్వేల్ ఏప్రిల్ 18 మనం న్యూస్. : గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కాయకల్ప కార్యక్రమం అమలును పరిశీలించేందుకు కాయకల్ప వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ డి సి ఎస్ నిజామాబాద్ శనివారం నాడు గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ మరియు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణం, ఓపీ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, ప్రసూతి విభాగం, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ, శౌచాలయాలు, వంటశాల, తాగునీటి సదుపాయాలు తదితర విభాగాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. రోగులు ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి చికిత్స పొందే వరకు ప్రతి దశలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా వార్డులు, బెడ్లు, బెడ్‌షీట్లు, శౌచాలయాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలను రంగుల బిన్‌లలో వేరు చేసి నిబంధనల ప్రకారం సురక్షితంగా తరలించాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్య పరికరాల వినియోగం, శుద్ధి చేసిన తాగునీరు, పారిశుధ్య సిబ్బంది పనితీరును సంతృప్తికరంగా ఉందని కొనియాడినారు. కాయకల్ప మార్గదర్శకాలు కనుగొనగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. రోగులు, వారి బంధువులు ఆసుపత్రిలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా సహాయక సిబ్బంది మర్యాదపూర్వకంగా స్పందించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. కాయకల్ప ప్రమాణాలను పూర్తిస్థాయి-ంలో అమలు చేస్తే ఆసుపత్రి సేవల్లో మెరుగుదలతో పాటు ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ తనిఖీల్లో రాజ్ కుమార్ రాజు, ఇబ్రహీంపట్నం సూపరింటెండెంట్, గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ శ్రీధర్ ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రణితి వైద్య సిబ్బంది నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ ఫార్మసీ ఆఫీసర్ విమల ఎఫ్సిబా, శ్రీనివాస చారి, మోహన్ బండారి, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్స్ మేహారాజ్ భాను, రజిత, హెడ్ నర్సెస్, జగదాంబ ఉమామహేశ్వరి వకుల దేవి, నిర్మల. పుష్ప. హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, కృష్ణవేణి, ఇమ్యునైజేషన్ డిపార్ట్మెంట్ లతా, కనుక లక్ష్మి, భారతమ్మ ,ఈ .సీ.జీ టెక్నీషియన్ రాజు ఆరోగ్యశ్రీ ఇన్చార్జి సురేందర్ ,సంతోష్, కనకయ్య, పారిశుధ్య విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు మండల కేంద్రంలో

# శిథిల వైష్ణవ దేవాలయం వెలుగులోకి



నంగునూరు ఏప్రిల్ 18 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా పురాతన చారిత్రక సంపదగా నిలిచిన ఒక శిథిల వైష్ణవ దేవాలయం వెలుగులోకి వచ్చింది. మైసమ్మ చెరువు ఒడ్డున "గుడి బండలు"గా ప్రసిద్ధి చెందిన ప్రదేశంలో ఈ ఆలయం ఉన్నది. పూర్తిగా రాతితో నిర్మించబడిన ఈ దేవాలయానికి గర్భగుడి, అంతరాళం భాగాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంతరాళ ప్రవేశ ద్వారం వద్ద ఇరువైపులా చతుర్భుజులైన వైష్ణవ ద్వారపాలకుల శిల్పాలు ఆకర్షణీయంగా చెక్కబడ్డాయి. వీరి పై రెండు చేతుల్లో శంఖం, చక్రం ఉండగా, ముందున్న రెండు చేతుల్లో గద, కటిహస్తాలు ఉన్నాయి. గర్భగుడిలో ప్రస్తుతం ఏ విగ్రహం లేకపోయినా, ఒక అధిష్ఠాన పీఠం మాత్రమే మిగిలి ఉంది. ఆ పీఠంపై దేవతా వాహనం లేకపోవడం గమనార్హం. ఆలయ బాహ్య గోడలపై ఒక చోట జైన శిల్పాన్ని పోలిన అర్ధశిల్పం కనిపించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. శిల్పశైలి, నిర్మాణ విధానాన్ని బట్టి ఈ ఆలయం 16వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్నారు. కాలక్రమేణా గ్రామం ఇతర ప్రాంతానికి తరలిపోవడంతో ఈ దేవాలయం పాడుబడినట్టు, విగ్రహాలు అపహరణకు గురై ఉండవచ్చని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.







## శివంపేట పాలిటెక్నిక్‌లో రూ.43 లక్షలతో

# మెకానికల్ వర్క్ షాప్ ప్రారంభం

### మంత్రి దామోదర రాజనర్సింహా

చౌటకూర్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) చౌటుకూరు మండలం శివంపేట గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో న్యూ ల్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.43 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్ షాప్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ �u టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ నిర్మాణంతో కాలేజీలో చదువుతున్న సుమారు 450 మంది పేద విద్యార్థులు, విద్యార్థినులకు ప్రాక్టికల్ విద్యలో మెరుగైన అవకాశాలులభించనున్నాయి. గతంలో విద్యార్థులు ప్రాక్టికల్స్ కోసం జేఎన్‌టీయూ సుల్తాన్పూర్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు కాలేజీ ప్రాంగణంలోనే ప్రాక్టికల్ శిక్షణ పొందే అవకాశం కలగడంతో వారికి సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశం ఏర్పడింది.కాలేజీ ప్రిన్సిపల్ సూర్యనారాయణ వెంకటరమణ రవి మాట్లాడుతూ, ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. న్యూ ల్యాండ్ సంస్థకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఆర్డీవోతో పాటు న్యూ ల్యాండ్ మేనేజ్మెంట్ ప్రతినిధులు డి.వి. రెడ్డి, మహేష్ జోషి, సూర్య భగవాన్, రఘునాథ్, యాదగిరి, ప్రసాద్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హామీల మోసాన్ని ప్రజలు గుర్తించారు

### మళ్లీ కేసీఆర్ నాయకత్వానికే ప్రజల మద్దతు: వినోద్ కుమార్

### జగిత్యాల సభను విజయవంతం చేద్దాం: సతీష్ కుమార్ పిలుపు

### హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ బల ప్రదర్శన

హుస్నాబాద్,ఏప్రిల్18(మనం న్యూస్) : హుస్నాబాద్ శివారులోని శుభం గార్డెన్‌లో శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ... 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రజలకు మొండి చెయ్యి చూపిస్తోందని విమర్శించారు. హుస్నాబాద్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ గెలిచిందని ఆరోపించారు. నూతనంగా గెలిచిన బీఆర్ఎస్ సర్పంచులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. మాయమాటలు, తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొందని, కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే వారి వైఫల్యాలు బయటపడ్డాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వినోద్ కుమార్ మాట్లాడుతూ... కొద్దికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ప్రజలందరూ తిరిగి కేసీఆర్ సమర్థ నాయకత్వం వైపు ఆశగా చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పనికిరాదని విమర్శించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఇప్పుడు మరమ్మతులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ద్వారా కాంగ్రెస్ నాయకుల మాటలన్నీ అబద్ధమని తేలిపోయిందన్నారు. తెలంగాణ-ఆంధ్ర విభజన అంశంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, బీజేపీ అసలు వైఖరి బయటపడిందని విమర్శించారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడేది, రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొంటారని తెలిపారు. ఆ సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి ఇన్‌చార్జీలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.



# సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో పుస్తక ప్రదర్శన

చౌటకూర్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) : చౌటకూర్ మండల్ సుల్తాన్‌పూర్‌లోని జెఎన్‌టీయూహెచ్ కళాశాలలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం"లో భాగంగా పుస్తక ప్రదర్శన మరియు లైబ్రరీ రీడింగ్ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించగా, బి.ఫార్మసీ మరియు ఎం.ఫార్మసీ విద్యార్థులు, బోధక మరియు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పుస్తక ప్రదర్శనను సుమారు 400 మంది సందర్శించి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలతో పాటు సాధారణ పుస్తకాలను పరిశీలించారు. హైదరాబాద్‌కు చెందిన బీఎస్పీ పబ్లికేషన్స్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. సునీత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందని, సహకరించిన బీఎస్పీ పబ్లికేషన్స్ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# మొదటి దశ జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం

యాదాద్రి భువనగిరి: ఏప్రిల్ 18 (మనం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్ మండల కేంద్రంలో శనివారం రోజు నిర్వహించిన జనగణన మొదటి దశ శిక్షణ తరగతిలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 50 మంది ఎనుమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు.



# అక్రమంగా మాదకద్రవ్యాన్ని రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

## రూ. 8 లక్షల విలువైన చరాస్ స్వాధీనం

జహీరాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్: జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి ఎక్సయిజ్ చెక్ పోస్టు వద్ద ఒక ప్రయివేటు ట్రావెల్ బస్సులో అక్రమంగా చరాస్ మాదకద్రవ్యాన్ని తరలిస్తున్న వ్యకిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 8 లక్షల రూపాయల విలువ చేసే 1.052 కీలో గ్రాముల చరాస్ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని జహీరాబాద్ ఎక్సయిజ్ ఇన్స్పెక్టరు టి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత శుక్రవారంనాడు సాయంత్రం సమ యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ డైరెక్టరు షానవాజ్ ఖాసీం ఐపిఎస్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ జె హరికిషన్ మార్గదర్శకత్వంలో స్థానిక ఎక్సయిజ్ అధికారులతోపాటు ఎక్సయిజ్ చెక్ పోస్టు సిబ్బంది 65వ నెంబరు జాతీయ రహదారి గుండా వచ్చి పోయే వాహనాలను పకడ్బందీగా తనిఖీలు చేస్తున్న క్రమంలో ఆ వ్యక్తి పట్టుబడినట్లు ఆయన చెప్పారు. ఇలా పట్టుబడిన ఆ వ్యక్తి గోవా నుండి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో నిషేధిత మాదకద్రవ్యాలను అక్రమంగా తరలిస్తున్నట్లు, ఒక మొబైల్ ఫోన్ తోసహా గుర్తించామని, ఈ మేరకు తమ ఆధ్వర్యంలో చిరాగ్‌పల్లి చెక్‌పోస్టు ఎక్సయిజ్ సిబ్బంది కేసునమోదు చేసినట్లు, ఈ తనిఖీల్లో భారీగా డ్రగ్స్ తోసహా పట్టుబడిన ఆ వ్యక్తిని బుద్ధ రామ్ కిషన్ తనయుడు బుద్ధరామ్ జోధ్‌పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్ర వాసిగా గుర్తించినట్లు జహీరాబాద్ ఎక్సయిజ్ ఎస్ఐ టి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ శాఖకు సంబంధించిన వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది టి శ్రీనివాస్ రెడ్డి, బి కోటేశ్వర రావు,బి రమేష్, పి శాంత, జి యాదయ్య, మొహమ్మద్ యూనుస్, తదితరులు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

# రైతు ఏడ్చిన దేశం బాగుపడదు : పవన్ కుమార్

నంగునూరు ఏప్రిల్ 18 మనం న్యూస్ :- తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ మహాధర్నా కార్యక్రమం జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు ఎండీ వహాబ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మాదూరి విజయ్ మోహన్, నారాయణరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు చిటుకుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకించారు ఈ సందర్భంగా మాట్లాడిన సాదుల పవన్ కుమార్ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు పూర్తిగా ప్రజా వ్యతిరేకమని గమనించారు. ముఖ్యంగా రైతులను మోసం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటామని. రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన దేశం ఎప్పటికీ బాగుపడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా, ఒప్పంద శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇక రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. య- ువత, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.



# సమ్మెకు సిద్ధం!

**హుస్నాబాద్ డిపో ఎదుట ఆర్టీసి కార్మికుల గేట్ దర్నా**

**ఆర్టీసిని ప్రభుత్వం లో విలీనం చేయాలి**

**రాగిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆర్టీసి జెఎసి హుస్నాబాద్ డిపో చైర్మన్**



హుస్నాబాద్, ఎప్రిల్ 18 మనం న్యూస్ : తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ఈనెల 22 నుండి తలపెట్టిన సమ్మెలో అధికారులు, కార్మికులు భాగస్వామ్యం కావాలని న్యాయ పరమైన డిమాండ్ల సాధనకు అందరూ కలిసి రావాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని యాజమాన్య బెదిరిం పులకు ఆర్టీసీ కార్మికులు భయపడేది లేదని హుస్నాబాద్ డిపో జేఏసీ చైర్మన్ రాగిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు..కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకో వాలని ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హుస్నాబార్ ఆర్టీసి డిపోఎదుట కార్మికులతో కలిసి గేట్ ధర్నా నిర్వహించారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మెకు సిద్ధం అని భారీ నినాదులు చేస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆయన కోరారు. అనంతరం కో కన్వీనర్ కె.ఎస్ చారి మాట్లాడుతూ అధికారులు కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేయొద్దని న్యాయపరమైన డిమాండ్ల సాధనకే సమ్మె చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో ఆర్టీసీ రక్షింపబడా లంటే అధికారులే ముఖ్యపాత్ర పోషించవల సి ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వంలో విలీనం అయితే ఎంతోమంది తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తా యని ఆయన అన్నారు.అధికారులు కార్మికు లు అనే భేదం లేకుండా అందరూ కలిసి కట్టుగా ఈనెల 22 నుండి జరిగే సమ్మెను విజయవంతం చేసి ఆర్టీసీ అధికారుల కార్మికుల న్యాయపరమైన హక్కులను సాధించేవరకు మరియు విలీనం చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని అందుకు అన్ని వర్గాల నుండి సహాయ సహకారాలు అందించి సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు, పి.రవీందర్, మహిళ నాకురాలు శైలజ, రవళి, ధనలక్ష్మి గ్యారేజి కార్మికులు ఉ మాశంకర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో వినూత్నంగా 'జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే'

**తప్పు చేసిన వాహనదారులకు**

**గులాబీ దండలతో అవగాహన**



హుస్నాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు శనివారం ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉ ల్లంఘిస్తే జరిమానాలు విధించడం పరిపాటి, కానీ ఈరోజు "జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే" పేరుతో ఎటువంటి ఫైన్లు వేయకుండా, కేవలం ప్రేమతో కౌన్సెలింగ్ నిర్వహించి వాహనదారుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు. హుస్నాబాద్ పట్టణంతో పాటు రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలు పాటించని వారికి ఎటువంటి చలాన్లు విధించలేదు. బదులుగా, వారు చేసిన తప్పుకు ఎంత జరిమానా పడుతుందో వివరించి, ఆ నిబంధన ఉల్లంఘన వల్ల ప్రాణాలకు ఎంత ప్రమాదమో తెలియజేశారు. అనంతరం వారికి ఒక గులాబీ దండ వేసి, మళ్ళీ తప్పు చేయవద్దని సున్నితంగా హెచ్చరించారు. "కేవలం జరిమానాలు విధించడం మా ఉ ద్దేశం కాదు, ప్రతి వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరాలనేదే మా ఆకాంక్ష. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు కోసమే ఈ 'జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే' నిర్వహించాం అని హుస్నాబాద్ ఎస్ ఐ లక్ష్మ రెడ్డి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డుభద్రత నిబంధనలు పాటించాలి

**రూరల్ ఎస్ఐ ఎం కాశీనాథ్**

**సొంత నిధులతో 50 హెల్మెట్లు అందించిన సర్పంచ్**

**అలైవ్,అరైవ్ లో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి సమత, సర్పంచ్ భీంరావు**



జహీరాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్: రోడ్డు భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తే వాహన చౌదకు లకు ఏ లోటు కాని ఏ సమస్య గాని ఉత్పన్నం కాబోదని జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం కాశీనాథ్ అన్నారు. ప్రతి వాహన చోదకుడు తమ తమ స్థాయిలో రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడిపితే ఎలాంటి ఇబ్బందులు రాబోవని ఆయన చెప్పారు. జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి తండాలో అలైవ్, అరైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో పాల్గొని, ఆయన ప్రసంగించారు. అనంతరం గ్రామ ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకుని హుగ్గెల్లి సర్పంచి ప్రతినిధి భీమ్ రావ్ రాథోడ్ తండా వాసులకు స్వంతంగా 50 హెల్మెట్లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. స్థానిక సర్పంచి చొరవ గ్రామ ప్రజలలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. హెల్మెట్ వినియోగం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపా యం తగ్గుతుందని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఈ కార్యక్రమం ద్వారా సూచించారు. గ్రామస్థులు ఈ మంచి కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, సర్పంచి ప్రతినిధికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో భద్రతా సంస్కృతిని పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయని అందరూ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హుగ్గెల్లి గ్రామ కార్యదర్శి సమత, హెడ్ మాస్టరు శర్మ, ఉప సర్పాంచి కంతి రామ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు బిక్కు రాథోడ్, దెవి దాస్, గోనె, కిషన్, లాలూ, రవీందర్, కృష్ణ, సాయి కిరణ్, సునీల్, అనిల్, చందు, విజయ్,రాజు, మధు, ప్రభు, రాహుల్, రవి, పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.



## అంబులెన్స్ డ్రైవర్లు, పోలీసు సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన

జహిరాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషను ప్రాంగణంలో శనివారంనాడు స్థానిక ప్రయివేటు, ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ల తోపాటు పోలీసు సిబ్బందికి కార్డియో పాల్మనరి రిసిసిటేషన్ (సిపిఆర్) పై పట్టణ పోలీసు అధికారుల సమక్షంలో వైద్యులు అవగాహన కల్పించడం జరిగింది. 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో భాగంగా 5వ రోజు సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే కీలకమైన 'కార్డియో పల్మనరీ రిసిసిటేషన్ (సిపిఆర్) ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసు అధికారి (డి ఎస్ పి) బానోత్ సైదా నాయక్, బాలాజీ హాస్పిటల్ డాక్టరు సమద్, మేనేజరు కుమార్, సన్ రోహి హాస్పిటల్ డాక్టరు ఆమేర్, జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కె వినయ కుమార్ నేతృత్వం లో, జాహీరాబాద్ టౌన్ పియస్ పోలీసు సిబ్బందికి, అంబులెన్స్ డ్రైవర్లు 15 మందికి సిపిఆర్ ఎలా చేయాలో ప్రత్యక్షంగా డెమో ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టరు మాట్లాడుతూ, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, ఆసుపత్రికి చేరేలోపు మొదటి కొన్ని నిమిషాలు (గోల్డెన్ అవర్) ప్రాణాలను నిలబెట్టడంలో సిపిఆర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని వివరించారు. సరైన పద్ధతిలో ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా మెదడుకు, ఇతర ముఖ్య అవయవాలకు రక్తప్రసరణ ఎలా జరుగుతుందో ఆయన వివరించారు. పోలీసులు, అంబులెన్స్ డ్రైవర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు మొదటి స్పందన దారులుగా పనిచేస్తారని, కాబట్టి వారికి ఈ ప్రాథమిక వైద్య పరిజ్ఞానం ఉండటం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి సిపిఆర్ చేసే విధానంపై శిక్షణ ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ ప్రాణరక్షక శిక్షణ పట్ల ఆసక్తిగా పాల్గొని, తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



## హజరత్ మహబూబ్ పాశ దర్గా ఉర్సులో పాల్గొన్న జగ్గారెడ్డి

సదాశివపేట ఏప్రిల్ 18 మనం న్యూస్ : సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా లో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. గత మూడు రోజులు గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ దర్గా లో హజరత్ సయ్యద్ షా మహమ్మద్ సాహబ్ 422 వ ఉర్సే షరీఫ్ మరియు హజరత్ మహబూబ్ పాశ 52 వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు సంయుక్తంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన కవ్వాలి కార్యక్రమం ఆహుతులను అలరించింది. కవ్వాలి కార్యక్రమం నిర్వాహకులను, దర్గా కమిటీ సభ్యులను జగ్గారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, కవ్వాలి కార్యక్రమం బాగుందని నిర్వాహకులను అభినందించారు.

# హెల్మెట్ కుటుంబానికి రక్ష

### రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దాం

### హోప్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ



మనం న్యూస్ వట్పల్లి ఏప్రిల్ 18 : వట్పల్లి మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో హోప్ న్యూరో ఆసుపత్రి( సంగారెడ్డి) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మూర్తి సౌజన్యం తో స్థానిక ఎస్ఐ లవ కుమార్ ఆధ్వర్యంలో మండల మీడియా మిత్రులకు హెల్మెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం ప్రమాదాలకు సాంకేతాలు అంటూ ఎస్ఐ లవ్ కుమార్ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానకే కాదు కుటుంబానికి కూడా రక్షణ అని అన్ని ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. డాక్టర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనది. ఇది ప్రజలకు వార్తలు మరియు విద్యా విషయాలను చేరవేస్తూ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా వ్యవహరిస్తుంది అని నిజా నిజాలను తెలియజేయడం తో పాటు ప్రజలలో అవగాహన పెంచడం, ప్రభుత్వ పనులను ప్రశ్నించడం మరియు సామాజిక మార్పుకు దోహదపడటంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుంది కొనియాడారు. అలాగే వాహనదారులు బాధ్యతగా హెల్మెట్ ధరించాలి. విలువైన నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై పత్రికల ద్వార అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని అన్నారు. మానవ తప్పిదాలవలనే ప్రమాదాలు అధిక సంఖ్యలో జరగడాన్ని జీర్ణించు కోలేకపోతున్నానని మా హాస్పిటల్ సౌజన్యం తో సంవత్సరంలో పలుమార్లు అవగాహన సదస్సులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీహరి, ఆసుపత్రి మేనేజ్మెంట్ శ్రీనివాస్, నాయకులు శివాజీ రావు, వివిధ పత్రిక మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ తేజస్వీ ని భర్తరఫ్ చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్ పాకిస్తాన్ తో పోల్చడం సరికాదు

### హిందుత్వం పేరుతో బిజెపి నీచ రాజకీయం చేస్తున్నది

### మతాలు కులాల పేరిట బిజెపి ప్రజలను రెచ్చగొడుతుంది

### తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతీసేలా బిజెపి అవమానించింది

### తెలంగాణపై బిజెపి మన్ కీ బాత్ బయటపడింది

### గతంలో తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని మోదీ కూడా మాట్లాడటం సిగ్గుచేటు

### వచ్చే ఎన్నికల్లో బిజెపి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం

### పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ తేజస్వీ దిష్టిబొమ్మ దగ్ధం

### సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ

### పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



సిద్ధిపేట రిపోర్టర్, ఏప్రిల్ 18 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుపై మొదటి నుండి బిజెపి అవమానించేలా వ్యవహరిస్తోంది అని ఇప్పుడు బిజెపి ఎంపీ తేజస్వీ చేసిన వ్యాఖ్యలతో మరోసారి బయటపడింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేటలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది త్యాగాలు చేసి అమ–రులు అయ్యారని అన్నారు. అందరి త్యాగాలతో నాడు సోనియాగాంధీ గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు అని అన్నారు. అలాంటి రాష్ట్ర ఏర్పాటుపై బిజెపి నాయకులు అవమానించేలా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించిన బిజెపి ఎంపీ తేజస్వీ సూర్యను వెంటనే భర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారతదేశం–పాకిస్తాన్ విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు. గతంలో ప్రధాని మోదీ తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని తెలంగాణ ప్రజలను అవమానించారని తాజాగా బిజెపి ఎంపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ నైజం బయటపడింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి బిజెపికి చెందిన ఇద్దరు మంత్రులు ఉండి కూడా తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడిన ఎంపీ తీరును ఖండించకపోవడం దారుణం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అగౌరవపరిచేలా మాట్లాడటం ఎంపీ తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాకే ఆనంద్,బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, గయాజుద్దీన్ వహాబ్ రషద్ అర్షద్ హుస్సేన్ అజ్మత్ సంతోషి పద్మా రెడ్డి,సనా, రజిని, అంజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి మహిళలను కించపరిచిన కాంగ్రెస్

**మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి మహిళలను కించపరిచిన కాంగ్రెస్**

**చరిత్ర పుటల్లో కాంగ్రెస్ పార్టీ ద్రోహిగా మిగిలిపోతుంది**

**రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు**



హుస్నాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్ : ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో పార్లమెంటులో ఎన్డీయే కూటమి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టగా మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి, వీగిపోయేవిధంగా చేసిన కాంగ్రెస్ పార్టీ ఇండి కూటమి దేశ మహిళలను కించపరిచినందకు నిరసనగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎన్డీయే కూటమి ప్రభుత్వం, వాజపేయి, నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ ,సాధికారత కోసం పాటుపడింది. కానీ కాంగ్రెస్ పార్టీ, మిత్రా పక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆనాదిగా వ్యతిరేకిస్తూ, మహిళలను కించపరుస్తూ, మహిళలను ఓడగోడుతున్నారని ,కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల వారి స్వభావాన్ని, వైఖరిని అక్కసును వెళ్లబోసుకున్నారు. మహిళలు వంట ఇంట్లోనే ఉండాలి, చట్టసభల్లోకి రాకూడదని కంకణం కట్టుకుని ఉంటున్నారని, యావత్ మహిళాలోకం కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని కోరారు. గతంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వాజపేయి నేతృత్వంలో 4 సార్లు పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన, కాంగ్రెస్ పార్టీ యూపీఏ కూటమి మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి, మహిళాలను ఓడగొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్రా బుద్ధిని మహిళామణులు అర్థం చేసుకుని, కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పేకులించి, విసిరి వేయాలని, తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చరిత్ర పుటల్లో కాంగ్రెస్ ద్రోహిగా మిగిలిపోతుందని, మహిళలు కాంగ్రెస్ పార్టీని విశ్వసించరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బొమ్మలను కాలబెట్టిన పోలుసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి అకోజు అరుణ్ కుమార్, లకవత్ శారద, మల్లం ప్రశాంత్, గౌరవేని మణేమ్మ, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు కవ్వ వేణు గోపాల్ రెడ్డి, కురిమెల్ల శ్రీనివాస్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్,పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, అబ్బిడి లింగారెడ్డి, చిన్మయి, నాయకులు గౌరవేని తిరుపతి, పోగుల శేఖర్, సుద్దాల నరేష్ కుమార్, బత్తుల బాబు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



గజ్వేల్ ఏప్రిల్ 18 మనం న్యూస్ : మహిళా రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మహిళా మోర్చా నాయకురాలు ఆలేటి సుమతి, చిలువేరి కుంకుమ రాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించడం జరిగింది బయట మహిళా హక్కులంటూ రాహుల్ గాంధీ ప్రగల్భాలు. చట్టసభల్లో మాత్రం మహిళా రిజర్వేషన్లను అడ్డుకునే కుతంత్రాలు కాంగ్రెస్ లోక్‌సభలో అడ్డుకున్నది కేవలం మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును మాత్రమే కాదు వారు అడ్డుకున్నది మహిళల ప్రగతిని మహిళల రాజకీయ సాధికారతను దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో సమతుల్యత లభించి అందరికీ న్యాయం జరిగే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ దూరం చేసింది. సమతుల్య సహృద్భావ వాతాహరణాన్ని కలుషితం చేసి రాజకీయ ప్రయోజనాలు పొందాలనే కుటిల నీతిలో భాగమే ఈ చర్య. మహిళ నాయకత్వాన్ని అంగీకరించలేని అహంకారపూరిత కాంగ్రెస్ వైఖరిని ఈ దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ఈ కార్యక్రమంలో దాతర్ పల్లి సర్పంచ్ బాసు రాజు సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు వెంకటరెడ్డి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ, ఇప్ప స్వామి, పట్టణ మహిళా మోర్చా కార్యదర్శి సరిత, మహిళా నాయకురాలు స్వరాజ్య లక్ష్మి మండల పట్టణ నాయకులు బాచిని శివప్రసాద్, కర్నాల శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, సంద అశోక్, పవన్ కుమార్, అరవింద్ రెడ్డి, గణేష్ మహేందర్ స్వామి, మల్లేశం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జాగృతి లో చేరిన ఇంద్ర గౌడ్



గజ్వేల్ ఏప్రిల్ 18 మనం న్యూస్ : గజ్వేల్ నియోజక వర్గం యువజన నాయకుడు సిలివేరి ఇంద్ర గౌడ్ శనివారం హైదరాబాద్ లో కల్వకుంట్ల కవిత కార్యాలయంలో తెలంగాణ జాగృతి లో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఇంద్ర గౌడ్ కు తెలంగాణ జాగృతి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి త్వరలో ఏర్పాటు చేసే రాజకీయ పార్టీలో క్రియాశీలకంగా పని చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిలువేరు ఇంద్రగౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో ఉండాలని గతంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా, ఎంపీ గా, ఎమ్మెల్సీ గా పోటీ చేయడం జరిగింది అని కానీ అందులో విజయం సాధించుకున్న ఒక అనుభవం వచ్చింది అని యువత రాజకీయాల్లో ఉండాలని అని ఒకే ఒక లక్ష్యంతో ముందుకు సాగుతామని,త్వరలో కేసీఆర్ కుమార్తె కవిత ఏర్పాటు చేసే కొత్త రాజకీయ పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తామని తెలిపారు వారితో పాటు ప్రభాకర్ రెడ్డి, ఆలిపాషా, స్వామి, నాగరాజు,గోపి పాల్గొన్నారు



## అరైవ్ అలైవ్‌పై అవగాహన కార్యక్రమం

సిద్దిపేట రిపోర్టర్, ఏప్రిల్ 18 మనం న్యూస్ : అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాల్లో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని,టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత బైకుల పట్ల జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయవద్దని ఓవర్ స్పీడ్ తో వెళ్లవద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని మద్యం వల్ల మనిషి తన విచక్షణ కోల్పోతాడని వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు వారికి ఏదైనా జరిగితే వీధిన పడతారని గుర్తుంచుకోవాలని అన్నారు. వినూత్నంగా జీరో ఎన్ఫోర్స్మెంట్ డే ను నిర్వహించారు, సిద్దిపేట పట్టణంలో మరియు రాజీవ్ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు వారు చేస్తున్న ట్రాఫిక్ వాయవేషన్ కు ఎలాంటి ఫైన్ విధించకుండా వారు ఆ వాయువేషన్ కి ఎంత ఫైన్ పడుతుందో వారికి వివరించి దాని వల్ల కలిగే నష్టాన్ని తెలియజేసి తిరిగి ఆ తప్పును మళ్ళీ చేయకూడదు అని వారికి చెప్పి ఒక గులాబీ పువ్వు ఇచ్చి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ బస్సులను చెక్ చేసి వారి యొక్క ధ్రువపత్రాలను పరిశీలించి డ్రైవర్లకు మరియు విద్యార్థులకు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఉమేష్, ఏఎస్ఐ మల్లేశం, మరియు ఇతర ట్రాఫిక్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు,



## పోలీసుల ఆధ్వర్యంలో
# జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే

**గజ్వేల్‌లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన**

గజ్వేల్ ఏప్రిల్ 18 మనం న్యూస్ : రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శనివారం "జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే"గా పాటించారు. సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించడం జరుగుతుంటుంది. అయితే ఈ ప్రత్యేక కార్యక్రమంలో పోలీసులు భిన్నంగా స్పందించారు. నిబంధనలు పాటించని వారిని ఆపి, వారికి చలాన్లు విధించకుండా, వారు చేసిన తప్పు వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించారు. అలాగే ఆ ఉల్లంఘనకు సాధారణంగా ఎంత జరిమానా విధిస్తారో తెలియజేశారు. గజ్వేల్ ప్రాంతం సహా ప్రధాన రహదారులపై తనిఖీలు నిర్వహించిన పోలీసులు, వాహనదారులతో మృదువుగా మాట్లాడి భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వారికి గులాబీ దండలు వేసి, ఇకపై ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో భయంతో కాకుండా బాధ్యతతో ట్రాఫిక్ నియమాలు పాటించేలా మార్పు తీసుకురావడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. జరిమానాలు విధించడం కన్నా, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, "జరిమానాలు విధించడం ఒక్కటే పరిష్కారం కాదు. ప్రజల్లో అవగాహన పెంపొందిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయి. అందుకే ఈ విధంగా 'జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే' నిర్వహించాము" అని తెలిపారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తూ భూములు స్వాధీనం చేసుకోవడం అన్యాయం

## టిజివికెఎస్ జిల్లా అధ్యక్షులు బి రాంచందర్




జహీరాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్: నిమ్జ్ పరిధిలో వ్యవసాయ కూలీలకు కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ, 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ భూములు స్వాధీనం చేసుకోవడం అన్యాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచందర్ అన్నారు. వెంటనే రైతులను భూముల నుండి తొలగించడం, ఫెన్సింగ్ వేయడం నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు.పోలీసులతో రైతులను, కూలీలను బయపెట్టడం మానుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూములిచ్చిన రైతులకు, కూలీలకు పునరావాసం కల్పించాలని ఆయన చెప్పారు. నిమ్జ్ పరిధిలో భూములు ఇచ్చిన రైతులకు, వ్యవసాయ కూలీలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం, హై కోర్టు ఆదేశాల ప్రకారం పునరావాసం ఇవ్వకుండానే భూములను అధికారులు స్వాధీనం చేసుకోవడం ఫెన్సింగ్ వేయడం చర్యను వెంటనే నిలిపివేయాలని, కోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండు చేస్తూ జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారంనాడు విలేకరులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్ మాట్లాడుతూ హైకోర్టులో డబ్ల్యూపి నంబరు 677/2016 డివిజన్ బెంచ్ కోర్టు ఆదేశాల ప్రకారం వ్యవసాయ కూలీలకు 2013 చట్టంలో పేర్కొన్న పునరావాసం అందించాలని, రైతులను భూములలో నుండి బయటకు పంపరాదాని, రైతులు వ్యవసాయం కొనసాగించాలని ఆయన గుర్తు చేశారు. ఈ ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ పోలీసులతో బెదిరింపులకు దిగడం చర్యలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరు, ఆర్డీఓలతో సహా రెవెన్యూ యంత్రాంగానికి నిమ్జ్ అధికారు లకు పలు దఫాలుగా వినతి పత్రాలు రాతపూర్వకంగా ఇచ్చినా పరిష్కారానికి ఏ చర్యలు తీసుకోలేదని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జిల్లా కలెక్టరు ఏకపక్షంగా వీరి సమస్యలు పరిష్కారం చేయకుండా భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించడం సరైన చర్య కాదని ఆయన అన్నారు. ఈ చర్య 2013 భూ సేకరణ చట్టాన్ని, హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఇందుకు నిరసనగా గౌరవ హైకోర్టులో ఇప్పటికే కోర్టు ధిక్కారణ కేసు వేయడం జరిగిందన్నారు. అయినా కూడా అధికారుల్లో ఏలాంటి మార్పు లేకపోవడం ఏకపక్షంగా ముందుకు పోవడం చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికార యంత్రాంగం ఇప్పటికైనా కోర్టు ఆదేశాలను అమలు చేస్తారా? లేదా? 2013 భూ సేకరణ చట్టంలో ఉన్న హక్కులను రైతులకు, కూలీలకు ఇస్తారా? లేదా? అనే విషయాలను ప్రకటించాలని కూడా ఆయన డిమాండు చేసినారు.రైతులకు ఉన్న భూమి కంటే తక్కువ భూమికి పరిహారం చెల్లించారని అలాంటి వారందరికీ పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని, ఇప్పటివరకు సేకరించని భూములను సైతం ఫెన్సింగ్ వేయడం కోసం హద్దులు పాతి రైతులను పోలీసులతో బెదిరించడం చర్యలను మానుకోవాలని హితవు పలికారు. నష్టపరిహారం ఇచ్చిన తర్వాత మాత్రమే భూముల్లోకి వెళ్లాలని డిమాండు చేసినారు. ఇట్టి విషయాలపై అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. సారవంతమైన భూములు వ్యవసాయ యోగ్యమైన భూములను తీసుకోరాదని ఎంత విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా బలవంతంగా నైనా భూములు తీసుకోవడానికి సిద్ధపడటం చట్టాలను ఉల్లంఘించడం సమంజసం కాదని బలవంతపు భూసేకరణ వెంట నిలిపివేయాలని డిమాండ్ చేసినారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రిజిస్ట్రేషన్ విలువల పేరుతో రైతులను దగా చేస్తున్నారని అన్నారు. వాస్తవంగా ఉన్న భూమి ధరను రిజిస్ట్రేషన్ లో నమోదు చేసిన తర్వాత మాత్రమే భూసేకరణకు నోటిఫికేషన్ వెయ్యాలని డిమాండు చేసినారు. ఆ విధంగా వేయకుండా కేవలం రిజిస్ట్రేషన్ విలువలు సవరించకుండా వాస్తవ ధరల నమోదు చేయకుండా రైతులకు నష్టపరిహారం పేరుతో ఎకరానికి 15 లక్షల మాత్రమే చెల్లించడం రైతుల్ని మోసం చేయడం కాదా? అని ఆయన ప్రశ్నించారు. రైతుల అభ్యంత రాలు పట్టించుకోకుండా ఏకపక్షంగా అవార్డు ప్రకటించడం తో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందా? ఆయన ప్రశ్నించారు. అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో పరిపాలన నడిపిస్తున్నారనడానికి వారు వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం అన్నారు. భూముల మార్కెట్ విలువలు సవరించే వరకు వేసిన నోటిఫికేషన్ రద్దు చేసుకోవాలని రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బహిరంగంగా ఉన్న మార్కెట్ల అమ్మకాలను కొనుగోలను పరిగణలోకి తీసుకొని వాస్తవాధారాలను రిజిస్ట్రేషను డిపార్టుమెంట్లో నమోదు చేయాలని దాని ఆధారంగా 2013 భూ సేకరణ పేర్కొన్న పద్ధతుల్లో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండు చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ కార్మిక సంఘం నాయకులు పాస్తాం. తుల్జారాం, బర్దిపూర్, ఎల్గొయి, ముంగి గ్రామాల రైతులు, కూలీలు ఎం శంకర్, ఎం గోపాల్, తెలుగు అంజన్న, పుష్పలత, అనిత, శివాని, విరమ్మ, బద్రున్నిసా, రోజమ్మ, బాలప్ప, సిదమ్మ, పద్మమ్మ, స్వప్న, గైబమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# ఖాసీంపూర్ లో రోడ్డుభద్రతపై అవగాహన కల్పించిన ఎస్ఐ రాజేందర్ రెడ్డి

జహీరాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్: జహీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామంలో శనివారం నాడు అలైవ్,అరివ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఖాసీంపూర్ గ్రామ సర్పంచి, గ్రామ పెద్దలు, వాహన చోదకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తాలూకు ప్రాముఖ్యతపై కూడా ప్రత్యేకించి వివరించారు. ఆయా ధృవీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు 30 హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణ నష్టం తగ్గుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. వాహన చోదకులకు ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు.




# పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలి : టీజిఈజేఏసి

## పిఆర్సీ రిపోర్టును తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలి

జహీరాబాద్ ఏప్రిల్ 18 మనం న్యూస్:దశలవారీ ఆందోళనల్లో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి జేఏసి లోని వివిధ సంఘాల నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టిజిఈ జేఏసీ నాయకులు నేరుగా వెళ్లి, జహీరాబాద్ ఆర్డీఓ పర్యవేక్షణ అధికారి వంశీధర్, జహీరాబాద్ తహశీల్దారు పి దశరథ్ లకు టీజీఈజేఏసీ నాయకులు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న (4) ప్రధాన సమస్యలు పిఆర్సీని అమలు చేయడం పెండింగ్ బిల్లులను ఒకే దఫాలో చెల్లించడం, నూతన హెల్త్ కార్డుల మంజూరు, సిపిఎస్ ను రద్దు చేయడం లాంటి సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ టీజీఈజేఏసిలో భాగస్వాములైన సంఘం నాయకులు కలసి జహీరాబాద్ ఆర్డీఓ కార్యాలయం లో ఏఓ వంశీధర్, అలాగే జహీరాబాద్ తహశీల్దారు పి దశరథ్ లకు వినతిపత్రాలను సమర్పించారు. జేఏసి నాయకులు మాట్లాడుతూ టిజిఈజేఏసీ పిలుపు మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను తెలియజేయడం జరిగిందన్నారు.పెండింగులో ఉన్న సమస్యల్లో పిఆర్సీ అమలు, పిఆర్సీను రద్దు చేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని నూతన ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని పెండింగ్ బిల్లులను ఏకకాలంలో చెల్లించాలని డిమాండు చేశారు. టిజిఈజేఏసి పిలుపు మేరకు పిఆర్ టియు టిఎస్, టిఆర్ ఈఎస్ఏ, యూటిఎఫ్, టీపీటిఎఫ్, గెజిటెడ్ అధికారుల సంఘం తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ సంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టరు తులసిరామ్ రాథోడ్, టిఆర్ ఈఎస్ఏ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దశరథ్, యూటిఎఫ్ అధ్యక్షులు మొహమ్మద్ సిరాజో ద్దీన్, టిపిటిఎఫ్ అధ్యక్షులు జగదీశ్వరయ్య, రాంతీర్థ్ నర్సిములులతో పాటు పిఆర్ టియు టిఎస్ సంఘం నాయకులు శ్రీశైలం, తుకారామ్ చవ్వాన్, అశోక్, ఆనంద్, ప్రదీప్ కుమార్, బాలయ్య, శివరాజ్, అమర్నాథ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, హీరాలాల్ చవ్వాన్, హన్మంత్ పవార్, వెంకటేశ్వర్లు, పి మోహన్,రాజ్ కుమార్, ఎండి హుస్సేన్, సంగమేశ్వర్, విశ్వనాథ్, పాండు, యూటిఎఫ్ నాయకులు ప్రశాంత్, టిపిటిఎఫ్ నాయకులు వినయ్ పాటిల్,బిచ్చయ్య, నాగరాజ్, టిఆర్ ఈఎస్ఏ నాయకులు రుక్మొద్దీన్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వినోబాజీ సేకరించిన ప్రతి గజం భూమి నిరుపేదలకు చెందాలి

## డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి



నల్లగొండ- ఏప్రిల్ 18 (మనం న్యూస్) : వినోబాజీ సేకరించిన ప్రతి గజం భూమి నిరుపేదలకు చెందాలి అని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు.ఆచార్య వినోభాభావే భూదాన్ ఉద్యమం ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం ను హయత్నగర్ కుంట్లూర్ లోని గాంధీయన్ బీఇడి కళాశాల ఆవరణంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భూదాన్ బోర్డు మాజీ చైర్మన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గుంట భూమి లేని నిరుపేదల కోసం భూమి ఇవ్వాలనే ఉద్దేశ్యం తో బడుగు బలహీన వర్గాల కోసం దేశం మొత్తం తిరిగి దాదాపు 45 లక్షలఎకరాల భూమిని సేకరించి నిరుపేదలకు వ్యవసాయ భూమి మరియు ఇళ్ల స్థలాలు పంచడం జరిగింది అని ఈ సందర్భంగా చెప్పండి జరిగింది. అదే విధంగా ఆయన కన్న ఆశయాలను భారత దేశానికే కాకుండా ప్రపంచం మెత్తం అహింసా మార్గంలో పాదయాత్ర ద్వారా, కృషి చేసి,దాదాపు 49000 పైగా భూమి లేని కుటుంబాలు భూమిని అందించడానికి నాంది పలికారు. యువత కూడా ఆచార్య వినోబాభావే ను ఆదర్శముగా తీస్కొని అయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని శాంతి అహింసా మార్గం లో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహానుభావుడని అన్నారు.